## కడప జిల్లా కవులకు అరుదైన గౌరవం



పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త :
కడప జిల్లా కవులు పులివెందులకు చెందిన అల్లం రంగనాయకులు రాయల్, బద్వేల్ నియోజకవర్గం పోరు మామిళ్లకు చెందిన బొల్లు రామమోహన్ లకు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 3,4,5వ తేదీలలో గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రతినిధులుగా పాల్గొనేందుకు ఆహ్వానం లభించింది అని వారు తెలిపారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు వద్ద గల శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ సాయి బొమ్మిడాల నగర్ ఏటుకూరు జాతీయ రహదారి సమీపంలో నిర్వహిస్తున్నారని అందులో పాల్గొంటున్నట్లు వారు వివరించారు. ఈ ప్రపంచం మహాసభ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరవుతారన్నారు.

## రైతుల భూములకు రక్షణ కల్పించడమే ధ్యేయం

పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త :



పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతుల భూములకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అని, రాజ ముద్ర గల పాసు పుస్తకాల జారీతో రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రాజ ముద్రతో కూడిన పాసు పుస్తకాల జారీ కార్యక్రమాన్ని లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలో రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి తన ప్రచార పిచ్చితో ప్రభుత్వ పత్రాలను తన సొంత ఆస్తిలా వాడుకున్నారని, పాస్‌పుస్తకాలపై తన ఫోటోను ముద్రించుకున్నారని, నేడు చంద్రబాబు అరాచక పాలనకు చరమగీతం పాడిందన్నారు. వ్యక్తుల ఫోటోలను తొలగించి రాజముద్రను పునరుద్ధరించడం ద్వారా వ్యవస్థలకు మళ్ళీ గౌరవం తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి, లింగాల మండల సింగిల్ విండో సొసైటి అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి మనోహర్ రెడ్డి,రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ క్యాలండర్, గోడపత్రాల ఆవిష్కరణ

ఖాజీపేట, జనవరి 02, ప్రభాతవార్త:
యూటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్, గోడ పత్రాలను శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ2, అప్పనపల్లి బాలుర ఉన్నతపాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, ఖాజీపేట బాయ్స్ హైస్కూల్ లో బాల అంకిరెడ్డి, ఖాజీపేట గర్ల్స్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాతమ్మ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయు లందరూ కృషి చేయాలని కోరారు. యూటిఎఫ్ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతం పెరగడానికి యుటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వీరనారాయణ, రాజేష్, బాల ఓబులరెడ్డి, మధుబాబు, శ్రీనివాసులు, ప్రసాద్, మల్లికార్జున, సుమన్, జానకిరామ్, సుబ్బారెడ్డి, ప్రశాంతి, జ్యోత్స్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మైదుకూరు, జనవరి 02, ప్రభాతవార్త:
నేస్తం సేవా సంస్థ భూమిరెడ్డి రాములమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు హెచ్‌సిసి హాస్పిటల్ వారి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రామమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమబద్ధంగా చదవాలని, స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొలకానిఆనందరావు ఆవుల శ్రీనివాసులు ముడే సురేంద్ర నాయక్ ,గుండా పద్మనాభయ్య, మిట్ట రాజేంద్రప్రసాద్, రామనాయక్,రవీంద్ర రెడ్డి,పద్మజ, నీరజ, ధనలక్ష్మి,మాధవీలత, రమాదేవి,నేస్తం సేవా సంస్థ ప్రతినిధులు కోగటం కొండారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి 7 మందికి గాయాలు

పుంగనూరు రూరల్ జనవరి 2 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, చెంబకూరు దిన్ని మీద హరిజనవాడ చెందిన పదిమంది ఆటోలో బయలుదేరి చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం వీరప్పల్లి సమీపంలో గల నల్ల రాళ్ళ గంగమ్మ గుడిలో మొక్కుబడులు తీర్చుకుని తిరిగి వస్తుండగా పుంగనూరు సమీపంలో గల జె టౌన్ వద్ద పుంగనూరు వైపు వస్తున్న క్వాలిస్ వాహనాన్ని ఆటో అదుపుతప్పి ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా,ఏడుగురికి తీవ్ర గాయాలు కావడంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇద్దరి పరిస్థితి విషయంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆ ఇద్దరినీ తరలించనున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## మరిన్ని గ్రామాలకు ప్రకృతి వ్యవసాయం


పెండ్లిమర్రి, జనవరి 2, ప్రభాతవార్త:



మండల సమైక్య కార్యాలయంలో అగ్రికల్చర్, ఏపీసీ ఎన్ఎఫ్, హార్టికల్చర్, అనుబంధ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కొత్త గ్రామ పంచాయతీలో యాక్షన్ ప్లాన్ మీద సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయాన్ని కొత్తగా తీసుకున్న గ్రామాల్లో ఏ విదంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిమీద ప్రణాళికను సిద్ధం చేశారు. అందులో దానిమీద ప్రణాళికను సిద్ధం చేశారు. అందులో భాగంగా బయో రీసోర్స్ సెంటర్ యొక్క ప్రాముఖ్యత ట్రైనీ ఐసీఆర్పీ యొక్క విధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు నాగరాజ, జిల్లా వనరుల కేంద్రం ఏఓలు సుచిత్ర మరియు అరవింద్ నాయక్, ప్రకృతి వ్యవసాయం, టీం లీడర్ సందీప్, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, వెలుగు సిబ్బంది, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, పెండ్లిమర్రి ఎఫ్‌పీవో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

సంబేపల్లి జనవరి 02 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పట్టా దారు పాసుపుస్తకాల పంపిణీతో పాసుపుస్తకాలకు పూర్తి భద్రత కలిగిందని టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి, గ్రామ నాయకులు ఖాదర్ బాషా అన్నారు. మండలంలోని రౌతు కుంట గ్రామంలో శుక్రవారం సంబేపల్లి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తో కలిసి ఆయన రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. రైతులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని పట్టాదారు పాస్ పుస్తకాలను పొందారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్ వీఆర్వో ఈశ్వరయ్య రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## దాడి చేస్తే జైలుకే..

- 6 నెలల నుంచి ఐదేళ్లు శిక్ష

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2, ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఏపీ ప్రభుత్వం చట్టం అమల్లోకి తెస్తే బీసీలపై జరిగే అన్యాయాలకు అడ్డుకట్ట పడుతుంది. బీసీ రక్షణ చట్టం ముసాయిదా చట్టం ప్రకారం బీసీలపై ఎవరైనా సామాజిక బహిష్కరణ, దూషణలు, దాడులు, వేధింపులు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే వారికి కఠిన శిక్షలు తప్పవు. మొదటి సారి నేరం చేస్తే 6 నెలల నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా పడుతుంది. మళ్లీ అదే నేరం చేస్తే శిక్ష మరింత పెరుగుతుంది. కనీసం ఏడాది నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 2, ప్రభాతవార్త:
ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరులో శ్రీసత్యసాయి స్పిరిచుయల్ సిటీ క్షేత్రంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో వక్తగా పాల్గొనాల్సిందిగా కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డి.కె.చదువుల బాబును డా.గజల్ శ్రీనివాస్ ఆహ్వానించినట్లు చదువుల బాబు తెలిపారు. మహాకవి శ్రీ శ్రీనాథ కవి సదస్సుల వేదికపై చదువుల బాబు ప్రసంగించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రపంచ తెలుగు మహాసభలలో 28 సాహిత్య సదస్సుల్లో ప్రముఖ సాహితీవేత్తల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని ఆరు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్య మంత్రులు, కేంద్రమంత్రులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, 50 దేశాల సాహిత్య సంఘాల ప్రతినిధులు, సాహిత్యవేత్తలు, సినీ రంగ ప్రముఖులు పాల్గొనే ఈ సభలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని చదువుల బాబు కోరారు.

## క్షేత్రస్థాయిలో బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యేలు అమరనాథ్‌రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డిలు

మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ కమిటీ నాయకులు పని చేయాలని ఎమ్మెల్యేలు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్‌హాలులో మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇటీవల ప్రతి నియోజకవర్గంలోనూ మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చిందన్నారు. పదవులు పొందిన నాయకులు గ్రామాల్లో పర్యటించి గ్రామకమిటీలు వేసి పార్టీని పటిష్టపరచలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజలకు వివరించి వైకాపా బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి నాయకుడు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, షమీం అస్లాం, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, కేశవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిపిలు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాస్ పుస్తకాలకు పూర్తి భద్రత

వీరబల్లి, జనవరి 02 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పట్టా దారు పాసుపుస్తకాల పంపిణీతో పాసుపుస్తకాలకు పూర్తి భద్రత కలిగిందని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు అన్నారు. మండలంలోని ఒదివీడు గ్రామ సచివాలయంలో శుక్రవారం తహసిల్దార్ ఖాజాబీతో కలిసి ఆయన రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా తమ సొంత భూములను అనుభవించుకుంటూ ఎంతో అపురూపంగా చూసుకుంటూ, విలువైన పత్రాలుగా భద్రపరుచుకునే పట్టాదారు పాస్ పుస్తకాల పై గత సీఎం తన సొంత ఫోటోతో ముద్రించి రైతులకు పంపిణీ చేసి ఆవేదనకు గురి చేయడం జరిగింది అన్నారు. అప్పట్లో ఈ పాస్ పుస్తకాల ఫోటో ముద్రణపై రైతు సంఘాలు పలు రకాలుగా విమర్శలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరామరాజు, సీనియర్ నాయకులు రామ్మోహన్ రాజు, రామచంద్ర జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, బూత్ ఇన్చార్జిలు సుధాకర్, సిద్దిరాజు, సుబ్బరామరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎంపీజే 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త :
పట్టణంలోని హ్యాపీ కళ్యాణ మండపంలో శుక్రవారం ఎంపీజే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకిర్ అహ్మద్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్తియార్ మాట్లాడుతూ ఎంపీజే ప్రజాసేవ పరమావధిగా పనిచేస్తుందని, 30 లక్షల సేకులు ఈ రాష్ట్రంలో ఉన్నారని వారికి ఏం మేలు చేయాలో ఎంపీజే ప్రణాళిక రూపొందిస్తే తాను ముఖ్యమంత్రికి నివేదిస్తానన్నారు. బేపారి జాకీర్ మాట్లాడుతూ శాంతి న్యాయం చెప్పే సంస్థ ఎంపీజే అని, సమాజంలో జరిగే అన్యాయాలపై పోరాటం చేస్తుందన్నారు. ఎంపీజే 12 నెలల క్యాలెండర్ ప్రకారం 12 సూత్రాలను, లక్ష్యాలను ఆమోదించిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, న్యాయవ్యవస్థ సరళంగానూ, చవకగాను అందరికీ అందే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తుందన్నారు. ప్రభుత్వం, పాలనా యంత్రాంగాలను వాటి బాధ్యతల పట్ల జాగృతపరచడం చేస్తుందాన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పట్టణాధ్యక్షుడు హుస్సేన్, భాష, కార్యదర్శి రఫీ, బేపారి ఆరిఫ్, ఖలీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి

కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:
కలికిరి-పత్తేగడ రోడ్డు మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఇంతియాజ్ (35) మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ మదన్‌మోహన్ తెలిపారు. పీలేరు నుంచి ఒంటిళ్లు మీదుగా కలికిరికి వస్తుండగా ఆటో అదుపు తప్పి గోళ్లతోపు మలుపు వద్ద బోల్తా పడింది. దీంతో డ్రైవర్ ఇంతియాజ్‌కు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. డ్రైవర్ భార్య షహనాజ్ ఫిర్యాదు మేరకు కలికిరి సీఐ రామచంద్ర ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షున్ని కలిసిన ద్వారకనాథ్‌రెడ్డి

కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాట అమర్‌నాథ్‌రెడ్డిని శుక్రవారం కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి కంభం ద్వారకనాథ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కలికిరి మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని కంభం ద్వారకనాథ్‌రెడ్డికి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

## చెత్త సమస్యతో ప్రజలు ఇబ్బందులు

నిమ్మనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త:
స్థానిక గ్రామ పంచాయితీల్లోని చెత్త సంపద కేంద్రం అలంకారప్రాయంగా తయారైంది. చెత్తను ట్రాక్టర్ల సాయంతో బాహుదా కాలువలో వదిలివెళ్లి పంచాయితీ అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. దీంతో సమీపంలోని ఇళ్ళ ప్రజలు దుర్గంధాన్ని భరించలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించేందుకు ఏర్పాటు చేసిన అంబాసిడర్ వ్యవస్థ ఇక్కడ అమలు కావడం లేదు. పంచాయితీకి ప్రభుత్వం చెత్తతరలింపుకు ట్రాక్టర్‌ను కూడా మంజూరుచేసింది. రోజూ పంచాయితీ అధికారులు ఎంపిడిఓ గ్రామాలకు వచ్చి చెత్తసేకరణపై పర్యవేక్షణ చేయాల్సి ఉంది. పంచాయితీ కార్యదర్శులు వచ్చి చెత్తసేకరణ పనులు చేస్తున్నా పర్యవేక్షణ కొరవడుతోంది. దీంతో సిబ్బంది సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులో వేయకుండా బాహుదాకాలువలో వేస్తున్నారు. దీంతో కాలువ మొత్తం చెత్తా చెదారాలతో నిండిపోతోంది. అప్పుడప్పుడు చెత్తకు నిప్పుపెడుతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న అధికారులు కదలడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా దీనిపై అధికారులు స్పందించి చెత్తను డంపింగ్‌యార్డుల్లో వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన వ్యవసాయాధికారి



కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:
పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని వ్యవసాయాధికారి కిశోర్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:
పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలోని 18 పంచాయతీల్లో రక్షత మంచినీటి కొత్త బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో పైపులైన్ల ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎక్కడా ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి గ్రామాల్లో మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి ఉంచి పరిష్కరిస్తున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే చొరవతో గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.

## గ్రామాలలో చెత్తరహితంగా చేయాలి..

బ్రహ్మంగారిమఠం జనవరి 02 ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రత ను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో సోమిరెడ్డిపల్లె,గొల్లపల్లె,రవీంద్రనగర్ ప్రాంతాల్లో పర్యటించి పాఠశాలలు, శానిటేషన్ పనులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 27 నుంచి జనవరి 5 వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జనవరి 5 న అన్ని గ్రామ పంచాయతీల లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి చెత్తరహిత గ్రామపంచాయతీలుగా తీర్మానాలు చేసి అధికారికంగా ప్రకటించనున్నామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమ లో డిప్యూటీ ఎంపీడీవో వెంకట సుబ్బయ్య,అర్ డబ్యు ఎస్ ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బద్వేలు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త



నియోజకవర్గం బి.కోడూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు 2026 యుటిఎఫ్ క్యాలెండర్‌తో పాటు జీవోల పుస్తకం, ప్యాకెట్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యల్. పిచ్చిరెడ్డి, ఎన్. కొండయ్య, జిల్లా కార్యదర్శి ఎ.డి. దేవదత్తం, జిల్లా సిపిఎస్ కన్వీనర్ పవన్ కుమార్, సీనియర్ నాయకులు జయరామయ్య, రమణమూర్తి, బాలసుబ్బయ్య, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 5న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలి

పీలేరు జనవరి 2 ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోనూ జనవరి 5న సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని ఎంపిడిఓ శివశంకర్ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారులతో ఎంపిడిఓ శివశంకర్, ఏ.పి.ఓ అశోక్ రెడ్డి కలిసి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా అభివృద్ధి చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వ పథకాలపై స్పష్టత పొందాలని ఎం.పి.డి.ఓ శివశంకర్, ఏపిఓ అశోక్ రెడ్డి లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## యూరియా పంపిణీని పర్యవేక్షించిన ఏవో

పీలేరు జనవరి 2 ప్రభాతవార్త:
పీలేరు మండల వ్యవసాయ అధికారిణి ఓ. రమాదేవి శుక్రవారం ప్రైవేటు ఎరువుల డీలర్ల దుకాణాల్లోని యూరియా పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ యూరియా తలుపుల1, తలుపుల 2, దొడ్డిపల్లి, రైతు సేవా కేంద్రాల్లో, కిసాన్ అగ్రి క్లినిక్, తలుపులలోని అన్నమయ్య రైతు మ్యాక్స్ లిమిటెడ్, అన్నపూర్ణ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ డీలర్ల షాపుల్లో 85 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు పంటలకు సరైన దశలో, సరైన మోతాదులో వేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పీలేరు, తలుపుల ప్రైవేట్ డీలర్ల దగ్గర ఎరువులు తీసుకునే రైతులు తమ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తమ పంటలకు సరిపడా యూరియాకు టోకెన్లు తీసుకుని వెళ్లాలని తెలిపారు.

## కమ్మవారిపల్లి వరకు రోడ్డును బాగు చేయాలి

పోరుమామిళ్ల రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల మండలం బద్వేల్ రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి కమ్మవారిపల్లి వరకు రోడ్డు చాలా అద్వాన పరిస్థితులు ఉందని గత నాలుగు సంవత్సరాల కాలం నుండి రోడ్డును పట్టించుకునే వారే లేరని, ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ కి ఫిర్యాదు ప్రజలు చేశారు. అందులో భాగంగా శుక్రవారం రోడ్డును ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ పరిశీలించారు. ఆర్ అండ్ బి అధికారులు. కాంట్రాక్టర్లు వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలని సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు.

## రైతుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

పోరుమామిళ్ల రూరల్, జనవరి 2 ప్రభాతవార్త:
రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహించి పట్టాదారు పాస్ బుక్కుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టిందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రా రెడ్డి పేర్కొన్నారు. కాశినాయన మండలం ఓబులాపురంలో శుక్రవారం పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. తహసిల్దార్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్,ఆర్.ఐఅమరనాథ్ రెడ్డి,రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ లతో కలసి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రీసర్వే జరగని గ్రామాలలో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంచి ఆహార అలవాట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం

బద్వేలు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త
మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి ప్రజలకు సూచించారు. గోపవరం మండలంలోని దళితవాడతో పాటు జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టి జ్వరాల నివారణ, దోమల లార్వా నియంత్రణపై అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మంచి ఆహార అలవాట్లు, శుభ్రత పాటించాల్సిన విధానాలను ప్రజలకు వివరించారు. పాఠశాల విద్యార్థులకు చేతులు శుభ్రంగా కడగడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల ద్వారా వచ్చే వివిధ రకాల జ్వరాలను నివారించవచ్చన్నారు. లార్వాను పూర్తిగా నిర్మూలించినప్పుడే దోమల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్యం చేయించుకోవాలని, అక్కడ అవసరమైన మందులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహమ్మద్ ఖాసిం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వైద్య సిబ్బంది గౌసియా, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేటలో పట్టపగలు చైన్ స్నాచర్

మహిళ మెడలో చైన్ లాక్కెళ్లిన దుండగుడు

రాజంపేట, జనవరి 2 ప్రభాతవార్త
రాజంపేట పట్టణం నూనెవారి పల్లెలో చైన్ స్నాచర్ బరితెగించాడు. పట్టపగలు మహిళ మెడలో బంగారు చైన్ దోచుకు వెళ్ళాడు. శుక్రవారం సాయంత్రం 6:30 నిముషాలు సమయంలో నూనె వారి పల్లె రోడ్డు రామాలయం వద్ద నీలపూజి జ్యోతి అనే మహిళ మెడలో సరుడు లాక్కెళ్ళాడు. ఒకటిన్నర లక్ష విలువైన బంగారు పుస్తెలు సరుడులో ఉన్నాయని తెలిసింది. దొంగ ఎర్ర చొక్కా ధరించి పల్సర్ బైక్ పై వచ్చినట్టు తెలిసింది.సరుడు లాగడంలో మహిళ మెడకు గాయం అయింది.ఇటీవలే థైరాయిడ్ కారణంగా గొంతు శస్త్ర చికిత్స చేయించుకున్న మహిళకు గాయం కావడంతో ఆందోళన చెందింది. రాజంపేట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

రాజుపాళెం, జనవరి 02, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తొండల దిన్నె గ్రామంలో శుక్రవారం తాసిల్దార్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అయినది. తొండలదిన్నె, ఏరోపాలెం, చిన్నజొన్నవరం రెవెన్యూ గ్రామాల సంబంధించిన రైతులకు 634 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయవలసి ఉండగా జాయింట్ ఎల్ పిఎం, మృతిచెందిన రైతుల సంబంధించి పెండింగ్ లో ఉన్నందున ప్రస్తుతం 386 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవసహాయం, ఆర్ఐ హుస్సేన్ రెడ్డి, వీఆర్వోలు అశోక్, కృష్ణమూర్తి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృషభచలేశ్వర దేవస్థానం ఈవోగా సుభాష్

వేంపల్లె జనవరి 02:(ప్రభాత వార్త)
శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి క్షేత్రం నందు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న కే. సుభాష్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 1 గా కమిషనర్ దేవదాయశాఖ విజయవాడ వారు ఉత్తర్వులు ఇచ్చినందున, సదరు ఉత్తర్వుల మేరకు కే. సుభాష్ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గా సుభాష్ భాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్యనిర్వాహణాధికారి హనుమంతరావు నంద్యాల జిల్లా గ్రూప్ దేవస్థానం లకు గ్రేడ్ 1 కార్యనిర్వహణ అధికారి గా ప్రమోషన్ పైన వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాల పంపిణీ

వేంపల్లి: జనవరి 02 (ప్రభాత వార్త)



మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను వేంపల్లె మండల టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పాస్ పుస్తకాల పై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలను ముద్రించి రాజకీయ ప్రచారానికి వాడుకున్నారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ సంస్కృతికి స్వస్తి పలికిందని ఆయన పేర్కొన్నారు. భూమిపై రైతులకు ఉన్న హక్కు పత్రాలపై రాజముద్ర ఉండటమే గర్వకారణమని, ఈ మార్పు పట్ల ముత్తుకూరు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రఘునాథరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బొరెడ్డి జగన్నాథ్ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురారెడ్డి , రెవిన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని కొత్త పాస్ పుస్తకాలను అందుకున్నారు.

## 476 పాసుపుస్తకాలు పంపిణీ

పెండ్లిమర్రి, జనవరి 2, ప్రభాతవార్త:
మొయిళ్లకాలువ గ్రామంలో రీ సర్వేలో ఇంతకు ముందు పంపిణీ చేసిన జగనన్న ఎఫోటోతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో నూతనంగా రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు 476 పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దారు అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు తెలిపారు. ఇంతకు ముందు ఇచ్చిన పాసు పుస్తకాలు తీసుకొని కొత్త పాసు పుస్తకాలు పట్టాదారులకు ఇవ్వడం జరిగిందన్నారు.



## యార్డ్ పరిశీలన

చిన్నమండెం

జనవరి 2 ప్రబాతవార్త:
మండలంలోని చాకిబండ గ్రామ పంచాయతీలో శుక్రవారం చిన్నమండెం ఎంపీడీవో ఏ ఆదినారాయణ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. అక్కడ తడి చెత్త మరియు పొడి చెత్త విడివిడిగా చేసుకుని వాటిని నాడ ఫిట్ నందు ఎలా నింపాలో అనే విషయాన్ని గ్రామస్తులకు చెత్త సేకరించే సిబ్బందికి తెలియజేయడం జరిగింది . వర్మి కంపోస్ట్ తయారీ గురించి దాని ప్రయోజనాల గురించి మరియు డంపింగ్ యార్డ్ లో వానపాములను అందులో వదల వలెనని ఆయన తెలిపారు. .ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,




BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL.
ABR.CF NO: 95 OF 2025

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KSEKAL05P-38, SUCHITRA X ROAD-2 CAO BRANCH ...DISPUTANT
AND
**Ms. E B PARIMALA & Others** ....OPPONENTS

To
1. **Mrs. Ega Bojji Reddi Gaari Parimala,** D/O. E. B. Deva Narayana Reddy, Aged About 35 Years Occ: Emp Id No.1351113, Senior Test Engineer, Cisco System (IND) Pvt Ltd, Hyderabad, R/O. D.No. 42/243-3-1, Bhagya Nagar Colony, Chinna Chowk, Kadapa, Andhra Pradesh.
2. **Mr. Kanagala Suryudu,** S/O. K. Nadipi Subbaiah, Aged About 50 Years Occ: Record Assistant, Hrms Id No.1206391, Government Degree College Rayachoty, Government Of Ap, R/O. D.No. 7/38-A, Professors Colony, Utukur, C.K. Dinne, Kadapa, Andhra Pradesh.
3. **Mrs. Seshugandla Rajamma,** D/O. S. Chinna Subbanna, Aged About 38 Years, Occ: Record Assistant, Hrms Id No. 1210480, Govt Degree College Rayachoty, Government Of Ap. R/O. D.No.64/39, Sc Colony, Devarajupalli, Kamalapuram, Kadapa, Andhra Pradesh.
4. **Mr. Munjee Srinivas,** S/O. Satya Narayana, Aged About 52 Years, Occ: Senior Assistant, Hrms Id. 1220845, District Medical & Health Officer Rayachoty, Annamayya District, Government Of Ap, R/O. D.No. 6/60, Sankarapuram, Kadapa, Andhra Pradesh.
5. **Mr. Shaik Khadar Basha,** S/O. S. Dada Saheb, Aged About 52 Years, Occ: Record Assistant, Hrms Id. 1205579, Superintending Engineer, R & B Circle, Kadapa, Y.S.R District, Government Of Ap, R/O. D.No. 30/108-4, Afzal Khan Street, Kadapa, Andhra Pradesh.
6. **Mrs Ega Bojji Reddi Gari Narayanamma,** W/O. Deva Narayana Reddy, Aged About. 55 Years, Occ: Ps Mother Surety, R/O. D.No. 42/243-3-1, Bhagya Nagar Colony, Chinna Chowk, Kadapa, Andhra Pradesh.
7. **Mr. Boga Raja,** S/O. B. Ranga Swamy, Aged About 26 Years, Occ: Test Engineer, Emp Id: Tss-047, It Department, Triant Software Solutions Pvt Ltd, Hyderabad, R/O. D.No. 38/168-1-2, Old By Pass, Near Tata Show Room, Sr Nagar, Chinna Chowk, Kadapa, Andhra Pradesh.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs. 3,29,866/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **03-02-2026 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//

**J. SRINIVAS REDDY,**
**Advocate,**
Hyderabad

## బోనాల గ్రామంలో పల్లె పండుగ 2.0.

**పులివెందుల జనవరి 2, ప్రభాతవార్త :**



పూజ కార్యక్రమాలు చేస్తున్న చైర్మన్ జోగిరెడ్డి

నియోజకవర్గంలోని లింగాల మండలంలోని బోనాలలో శుక్రవారం పల్లె పండుగ 2.0 ఉత్సవాలను ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు పల్లెల రూపురేఖలు మార్చడమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పల్లెపండుగ 2.0లో భాగంగా, గ్రామంలో నూతనంగా నిర్మించనున్న క్యాపిటల్ షెడ్ పనులకు భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి సూచనల మేరకు, మారెడ్డి జోగిరెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నామని, పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో లింగాల మండల సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, గ్రామ అధ్యక్షుడు, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ గంగరాజు, ఇతర ముఖ్య నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రతా వారోత్సవాల పోస్టర్ విడుదల

**పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త :**



పోస్టర్లను విడుదల చేస్తున్న డిఎస్పి మురళి నాయక్

37వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా పోస్టర్లను, పాంప్లేట్లను పులివెందుల డీఎస్పీ మురళినాయక్ విడుదల చేశారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌తో కలసి డీఎస్పీ మురళినాయక్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాల గురించి ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదన్నారు. ఈ నెల జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరగనున్న రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ డిఎం ప్రేమ్‌కుమార్, ఆర్అండ్‌బి ఈఈ ఎమ్.కే. ముధవి, ఆర్ అండ్ బిడి.ఈ టి. జగదీశ్వర్రెడ్డి, ఆర్టీసీ సిఐ కుళ్లాయప్ప, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శీను తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ

**ముద్దనూరు, జనవరి 02, ప్రభాతవార్త:**



ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు నూతన పట్టాదారు పాసుబుక్ పంపిణీ కార్యక్రమం ముద్దనూరు మండలంలోని ఓబులాపురం గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పెంచల లక్ష్మి శుక్రవారం భూ యజమానులకు రాజముద్రతో కలిగిన పట్టాదారు పాస్ పుస్తకమును పంపిణీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఫోటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకుని రాజముద్రతో కలిగిన పాస్ బుక్కులను పంపిణీ చేశారు. రైతులు మాట్లాడుతూ రాజముద్రతో కలిగి ఉన్న పాస్బుక్‌ని ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఓబులేసు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించని గృహాలకు నీటి కనెక్షన్ కట్

**యర్రగుంట్ల జనవరి 2, ప్రభాతవార్త :**



నగర పంచాయతీ పరిధిలోని ఇంటి, తాగు నీటి పన్నులు చెల్లించని గృహాలకు తాగునీటి కొళాయిలను తొలగించారు. కమిషనరు శేషఫణి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణం రాణివనం, వినాయక నగర్, ప్రకాష్ నగర్‌లో ఆస్తి పన్నుల వసూళ్ళకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గత 2 ఏళ్లగా పన్ను చెల్లించని గృహ యజమానుల నుంచి స్పందన కొరవడటంతో అధికారులు రెడ్ నోటీసులు జారీ చేయడంతోపాటు, పలువురి గృహాలకు తాగుటి కొళాయిలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ ప్రజలు నగర అభివృద్ధికి దోహదపడే పన్నులను సకాలంలో చెల్లించాల, నెలాఖరు వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలన్నారు.

## రీ సర్వే పూర్తైన వారికి కొత్త పాస్ బుక్కులు

**యర్రగుంట్ల జనవరి 2, ప్రభాతవార్త :**



మండల పరిధిలోగల పెద్దనపాడు, కోడూరు గ్రామంలో శుక్రవారం రీ సర్వే పూర్తైన పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న కొత్త పాస్ పుస్తకాలను యర్రగుంట్ల తహసీల్దార్ శోభన్ బాబు పంపిణీ చేశారు మొత్తం పెద్దన్నపాడులో 580, కోడూరులో 680 పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభల ద్వారా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారన్నారు. రీ సర్వే పూర్తైన గ్రామాల్లోని రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దనపాడు మాజీసర్పంచ్ శివరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**కాశీనాయన జనవరి 02 ప్రభాతవార్త:**



రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ బుక్కల పంపిణీ కార్యక్రమాలు చేపట్టిందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలం ఓబులాపురంలో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ రవి శంకర్, ఆర్.ఐ అమర్నాథరెడ్డి, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్‌లతో కలసి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రీసర్వే జరగని గ్రామాలలో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చర్ల జగ్గిరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**సదుం జనవరి 2 ప్రభాతవార్త**



గత నెల 31న కొత్తపేట నియోజకవర్గ రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట కోసం ఏర్పాటు చేసిన దిమ్మపై శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని బలిజ సంఘం నాయకులు ఉంచారు. అక్కడికి వచ్చిన మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకుడు జగ్గిరెడ్డి శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని కింద పడవేసి కాళ్లతో తొక్కాడు. దీనితో జాతి అవమానంగా భావించి మేము దేవునిగా పూజించే వ్యక్తిని అత్యంత దారుణంగా అవమానం చేయడం వల్ల తట్టుకోలేక బలిజ ల మనోభావాలు దెబ్బ తీసినందుకు నిరసనగా శుక్రవారం సదుం పోలీసులకు ఆయనపై చర్యలు తీసుకోవాలని సదుం బలిజ సంఘం తరఫున నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణకు సదుం బలిజ సంఘం నాయకులు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

## ఇసుక అక్రమ రవాణా - 5 ట్రాక్టర్ల స్వాధీనం

**సిద్ధవటం జనవరి 2 ప్రభాతవార్త**



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై రెవిన్యూ సిబ్బంది దాడులు నిర్వహించి 5 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని, టక్కోలి పెన్నా నదిలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని గ్రామస్తులు, రైతులు రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం వారు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మాచుపల్లి, ఉక్కాయ పల్లె, కడప నగరానికి చెందిన ట్రాక్టర్లపై దాడులు నిర్వహించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ ఇసుకను గృహ నిర్మాణలకు మాత్రమే ఆయా ప్రాంతాల నివాసులు ఉపయోగించుకోవాలని అంతేతప్ప అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ నరసింహ ప్రసాద్, స్థానిక పోలీసులు రమణ, శివ, వీఆర్ఏలు, ప్రేమ్‌కిషోర్ కొండయ్య వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## రైతులకు, పట్టాదార్ పుస్తకాలు పంపిణీ

**సిద్ధవటం జనవరి 2 ప్రభాతవార్త**



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదార్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ రి సర్వే జరిగిన గ్రామాలలో గతంలో రైతుల భూమి హక్కుకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకొని నూతనంగా ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన పట్టాదార్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని ఏమైనా రైతులకు సమస్యలు ఉంటే సరి చేస్తామని రైతులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ వీఆర్వోలు ప్రభాకర్ రెడ్డి కేశవులు రైతులు పాల్గొన్నారు.

## రైతులకు పాస్ బుక్కులు పంపిణీ

**తంబళ్లపల్లె జనవరి 2 ప్రభాతవార్త ః**



మండలంలో రైతుల భూముల సమస్యల ప్రక్షాళనతో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేని నూతన పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కన్నె మడుగు సచివాలయంలో నూతన పాస్ బుక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే లో పలు రకాల భూ సమస్యలు వచ్చాయని వాటిని దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం తహశీల్దార్, నాయకులు పాస్ బుక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేంద్ర, సీనియర్ నాయకుడు సోమశేఖర్, తెలుగు యువత నాయకుడు కన్నెమడుగు బాబు, బాలరాజు, సిద్ధారెడ్డి, పురుషోత్తం, వీరాంజనేయులు, నరసింహులు, భూమిరెడ్డి, బిజెపి రామస్వామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీఆర్వో వెంకటేష్, వీఆర్ఏలు నాగేశ్వర, మల్లి రైతులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరం


**మైదుకూరు, జనవరి 02, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో గంజికుంట గ్రామపంచాయతి సర్పంచ్ లెక్కల జయ భారత రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిబ్బంది స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్ మహబూబ్ బాషా ల సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోటరీ ఐ హాస్పిటల్ కంటి వైద్య నిపుణురాలు సుజాత టెక్నీషియన్ షబ్బీర్‌లు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయభారత రెడ్డి మాట్లాడుతూ రోటరీ సేవలను అందరము వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ప్రెసిడెంట్ ప్రభు, స్కూల్ కమిటీ చైర్మన్ భాష, సర్పంచ్ లెక్కల జయ భారత రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహులు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ట్రస్టు ప్రెసిడెంట్ ప్రభు, వైస్ ప్రెసిడెంట్ నరసింహులు, డాక్టర్ తేజ్ దీపు, భాష, ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, సాదిక్, మహమ్మద్, రామిరెడ్డి, మనోహర్ రెడ్డి, రమాదేవి, అరుణ, చంద్రకళ, లక్ష్మీదేవి, మాధవి, ఓబులేసు, ఆరోగ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో సేవలపై తనిఖీ

**రామసముద్రం జనవరి 2 ప్రభాతవార్త**



మండలం ఆర్. నడింపల్లి, గ్రామ సచివాలయాన్ని అన్నమయ్య జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు, మండల జడ్పీటీసీ సి హెచ్ రామచంద్ర రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలపై జనసేన నాయకుల కృషిచేయాలి

**రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి**

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**

నియోజకవర్గాల్లోని జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నాయకులు ఐక్యతగా ఉండి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆపార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో పీలేరు, తంబళ్ళపల్లె, పుంగనూరు, మదనపల్లె జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్‌చౌదరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిపాలన కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేనపార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని గ్రామీణ స్థాయిలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జనసేన పార్టీని బలోపేతం చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. నెలకు రెండు పర్యాయాలు జనసేన కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గ, మండలాల్లో ఏ సమస్య ఉన్నా నాయకులు దృష్టికి తెచ్చిపరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెలితే పరిష్కరిస్తామన్నారు. మార్కెట్‌యార్డు చైర్మెన్ జంగాల శివరామ్ మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ నాయకులు పోతుల సాయినాథ్, దినేష్, తోట కళ్యాణ్, అడపా సురేంద్ర, బండి మనోహర్, చంద్రశేఖర్, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## మంత్రి మండిపల్లిని విమర్శించే నైతిక అర్హత శ్రీకాంత్ రెడ్డికి వుందా?

**రాజంపేట, జనవరి 2 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న రాష్ట్ర మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్య

నైతిక విలువల గురించి మాట్లాడే అర్హత రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి లేదని రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. లిక్కర్ స్కామ్‌లో అడ్డంగా బుక్కై జైలుకెళ్ళి బెయిల్ పై వచ్చి ఇప్పటికి కూడా నెలలు తరబడి జైల్లో ఉన్న వైఎస్సార్ పార్టీ నాయకుల అవినీతి బాగోతంపై వైసిపి అధినాయకత్వం చర్యలు తీసుకుందా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో ప్రజాస్వామ్యం గురించి నైతిక విలువలు గురించి మాట్లాడే శ్రీకాంత్ రెడ్డి దమ్ము ధైర్యం ఉంటే మీ అధినాయకుడు జగన్ రెడ్డికి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న నాయకులను సస్పెండ్ చేయమని చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా కేంద్రం పోతే మంత్రి మండిపల్లిని రాజీనామా చేయమంటున్నావని, మరి లిక్కర్ స్కాం లో ఇరుక్కున్న మీ పార్టీ నెంబర్ 2 నాయకుడు రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిధున్ రెడ్డిని రాజీనామా చేయమనే చెప్పే దమ్ము ధైర్యం నీకుందా అని నిలదీశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్‌లలో జరిగిన అవినీతి అక్రమాలపై విరుచుకుపడుతున్న ఏకైక మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టార్గెట్ చేసి రెచ్చగొట్టడం తగదు అన్నారు. నైతిక విలువలపై వైసిపి నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని విమర్శించారు. ఎందుకంటే అన్నమయ్య జిల్లా ఏర్పాటుకు ముందు రాజంపేటలో ఉద్యమం చేస్తుంటే ఆ నిరసనలను పట్టించుకోకుండా ప్రజాస్వామ్యాన్ని అడ్డంగా తొక్కివేసిన వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి లిక్కర్ దొంగ ధనుంజయ రెడ్డి అని మండిపడ్డారు. ముందస్తుగా జిల్లా కేంద్రం రాయచోటికి వస్తుందని తెలిసి రాయచోటి పట్టణం రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములను కారు చౌకధరతో కొట్టివేసి వందల వేల కోట్ల రూపాయల భూదందాకు శ్రీకాంత్ రెడ్డి, లిక్కర్ దొంగ ధనుంజయ రెడ్డి తెర లేపడం రాయచోటీలో అందరికీ తెలుసు అన్నారు. వీరిద్దరి అనుచరులు బంధువులు కొనుగోలు చేసిన 100ల కోట్ల రూపాయల విలువచేసే భూములపై న్యాయవిచారణ జరుగుతే వీళ్ళ అవినీతి బాగోతం బట్ట బయలు అవుతుందన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం చేసినప్పుడు రాజంపేట, రైల్వే కోడూరులో మీ పార్టీ శాసనసభ్యులు, ఎంపిలు ఎవరైనా రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాక మాజీ కార్యదర్శి మోదుగుల నర్సింహులు, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ శివకుమార్, రాచపల్లి దేశం నాయకుడు మోలాలి, గంగ పేరూరు, మలకాటపల్లి నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస రెడ్డి, చెరువు సంఘం డైరెక్టర్లు రేవిల్ల బాలమునయ్య, గుర్రంకొండ శ్రీనివాసులు, మఠం రాజు పాల్గొన్నారు.

## పాసుపుస్తకాలతో సమస్యల పరిష్కారం

**లక్కిరెడ్డిపల్లి; జనవరి 02, ప్రభాతవార్త**



నూతన పట్టాదారు పాస్ పుస్తకాలతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆధునిక సాంకేతికత జోడింపుతో భూ వివాదాలకు చెక్ పెట్టగలుగుతామని తహసిల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కాకులవరం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకులం గ్రామపంచాయతీలో మొత్తం 529 పుస్తకాలు పంపిణీ గాను 75 పుస్తకాలు పంపిణీ చేశామని పెండింగ్లో 450 ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వాటిని అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, గ్రామ సర్వే గ్రామ సర్పంచ్ దేవేంద్ర రెడ్డి రాజారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి వెంటనే ఇవ్వాలి

**లక్కిరెడ్డిపల్లి జనవరి 2 ప్రభాతవార్త**



పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరాల అవుతున్న ఇంతవరకు ప్రభుత్వం పట్టించుకోలేదని పిఆర్సి ఇవ్వాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం దేవలంపల్లి కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్రాంతి కానుకగా మరో డిఏ ఇవ్వాలని ఆర్థిక శాఖ అనుమతి కోరినందుకు అభినందిస్తున్నామన్నారు. అంతేకాకుండా అయ్యార్ 30శాతం పైగా ప్రకటించాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయులు హౌస్పోర్ట్స్ సిబ్బందికి అలాగే సర్వ శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను క్రమబద్ధకరించాలన్నారు. లేనిపక్షంలో సమాన పనికి సమాన వేతనం టైం స్కేల్ అమలుపరచాలని వారి డిమాండ్ చేశారు ట్రాన్స్ఫర్ అయిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణంరాజు ఉపాధ్యాయులు నాగరాజు భాస్కర్ రెడ్డయ్య రాణి విజయలక్ష్మి రామాంజనేయులు తిరుపాల్‌రెడ్డి రవి రామ్మోహన్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కత్తి రెడ్డమ్మ మృతి

**లక్కిరెడ్డిపల్లె జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని దప్పేపల్లి పంచాయతీలోని వేములవాళ్ళ పల్లకి చెందిన మాజీ సర్పంచ్ కత్తి రెడ్డమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు ఈ సందర్భంగా కత్తి రెడ్డమ్మ గతంలో ఒకసారి తెలుగుదేశం పార్టీ తరపున సైకల్ గుర్తుతో సర్పంచిగా గెలిచి గ్రామానికి అభివృద్ధికి తోడ్పడారు అలాగే మరోసారి ఎంపిటిసిగా పోటీ చేశారు మండలంలోని తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా నిలిచిన కత్తి రెడ్డప్ప గతంలో మాజీ మంత్రి ఆర్ రాజగోపాల్ రెడ్డి అత్యంత సన్నితరాలుగా మండలంలో సీనియర్ టిడిపి నాయకురాలుగా ఎదిగారు ఏం మృతి పట్ల ఆర్ఆర్ కుటుంబం బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు నివాళులర్పించారు.

## కలెక్టర్‌ను కలిసిన స్వచ్ఛందసంస్థలు

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**




కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ పరిపాలన కేంద్రంలో స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోర్డు స్వచ్ఛందసంస్థ డైరెక్టర్ లలితమ్మ, చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం పి.ఆనదన్, సెక్రటరీ కవితలు కలెక్టర్‌ను కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛందసంస్థల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా పేరులో మదనపల్లె పేరును చేర్చండి

**ముఖ్యమంత్రికి జిల్లా సాదన సమితి లేఖ**

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా పేరులో మదనపల్లె పేరు చేర్చాలంటూ జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణమన పురుడు పోసుకొన్న మదనపల్లెకి జిల్లాల పనర్ వ్యవస్థీకరణలో గౌరవం ఇవ్వలేదన్నారు. వెంటనే జిల్లాపేరులో మదనపల్లె పేరును చేర్చాలని డిమాండ్ చేశారు. మదనపల్లె జిల్లా సాధన కోసం 633రోజులు ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. 114సంవత్సరాల ప్రజల స్వప్నం సాకారమే మదనపల్లెను జిల్లా కేంద్ర పరిపాలన కేంద్రంగా అలకరించడం ఆనందమే నింపిందని ఇందుకు అనుగుణంగా ర్యాలీలు, కృతజ్ఞతాభివందనలు చెప్పడం జరిగిందన్నారు. అయితే ప్లిమనరీ నోటిఫికేషన్‌లో కొత్తజిల్లాగా మదనపల్లెను చూపించి చివరిలో రద్దు చేసి అన్నమయ్యజిల్లాలో మదనపల్లెను విలీనం చేయడంపై ప్రజలు సంతృప్తిగా లేరని తెలిపారు. ఇకనైనా అన్నమయ్య జిల్లా పేరులో అన్నమయ్య మదనపల్లె జిల్లాగా మార్పు చేయాలని కోరారు.

## కలెక్టర్‌కు బోయకొండ గంగమ్మ ఆశీర్వచనాలు

**చౌడేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**



మెమొంటోనందిస్తున్న అధికారులు అర్చకులు

నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రం కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆశీర్వనాలు పలికారు. ఆలయ ఉపకమీషనర్, ఇఓ ఏకాంబరం, అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథ్‌లు కలెక్టర్‌ను కలసి అమ్మవారి మెమొంటోతో సత్కరించారు. వేదపండితుడు గోవర్ధనశర్మ, ప్రధానార్చకుడు గంగిరెడ్డి, అర్చకుడు వశిష్టాచార్యులు కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వేదాశీర్వాదం, ప్రసాదాలందించారు.

## ఈ పాస్‌బుక్‌లు పంపిణీ

**రామసముద్రం జనవరి 2 ప్రభాతవార్త**



రామసముద్రం మండలం కురిజల గ్రామ పంచాయతీలో శుక్రవారం తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ రైతులకు ఈ పాస్ బుక్ పంపిణీ చేశారు, ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రైతులకు ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్ట పాస్ బుక్ లను రామసముద్రం మండలంలోని కురిజల పంచాయితీలో అర్హులు గల రైతులకు పంపిణీ చేయడం జరిగిందని త్వరలో మండలం లోని ప్రతి రైతు కు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్, ఎంపిటీసీ దొడ్డిపల్లె ఆనంద, మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామి సచివాలయ, రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు జనవరి 2 ప్రభాతవార్త**



వైయస్సార్ కడప జిల్లా నూర్ భాషా దూదేకుల సంఘం 2026 క్యాలెండర్ ను సంఘం జిల్లా నాయకులు పగిడాల ఓబులేసు నాగూరు పగడాల దస్తగిరిలో శుక్రవారం స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల సంఘం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు దూదేకుల సంక్షేమానికి కట్టబడి ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజంతుల్లా మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**నందలూరు, జనవరి 2 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూ, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను వేగవంతంగా అమలు చేస్తుందని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. శుక్రవారం మండలంలో నందలూరు సొసైటీ చైర్మన్‌గా పసుపులేటి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లుగా మాసపల్లె రమణ, ఆంధ్ర శివారెడ్డిల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చమర్తి జగన్మోహన్ రాజు హాజరై నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల బలానికి పునాదులని, వాటిని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు కుటుంబంలో సుసంపన్నత చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నూతన చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో సొసైటీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని జరిగిన అవినీతి, అక్రమాలను వెలికి తీసి బాధ్యులపై ఉక్కుపాదం మోపుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**లక్కిరెడ్డిపల్లి; జనవరి 02, ప్రభాతవార్త**



మండలం జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వెంకటసుబ్బయ్య చేతుల మీద యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లు స్టిక్కర్లు ఆవిష్కరించినట్లు అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ కోశాధికారి షేక్ దావద్దీన్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అంత మంచి జరగాలని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలను పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ శాతం పెరగడానికి యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు ప్రభుత్వం 12వ వేతన సవరణ కమిషన్ నియమించాలని మరియు శాతం మధ్యంతర భృతి చెల్లించాలని పెండింగ్లో ఉన్న డి ఎల్ వెంటనే చెల్లించాలని మెడికల్ రీయంబర్స్మెంట్ కూడా చెల్లించాలని ఆయన తెలిపారు లేనిపక్షంలో పోరాటానికి సిద్ధం కావాల్సిందే వస్తుందని పైన తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ప్రధాన ఉపాధ్యాయుడు అస్మత్ భాష, ఆంజనేయులు, మస్తాన్, నాజర్,, జావిద్, అమిరుల్లా, ఫయాజ్, నాసిర్ ఖాన్, ఖాదీ ఖాన్, మెహరీన్, ఇతరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్‌కు బివైఎస్ నాయకులు వినతి**

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

ప్రభుత్వాసుపత్రిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని బివైఎస్ అధ్యక్షులు పునిత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ గత ఐదురోజులుగా వైద్యులనిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ఘటనలకు బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి ఇది నిదర్శనమన్నారు. వైద్యులు విధులు కేటాయించిన సమయాల్లో ఆసుపత్రుల్లో ఉండడం లేదని దీని వల్ల ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాసుపత్రికి రావాల్సిన మందులు ప్రైవేటు మెడికల్‌షాపులకు తరలుతున్నాయన్నారు. దీనిపై ఆధారాలు ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలానిబాష, శశికుమార్, ఆది, సాయికుమార్, వినయ్, గణేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణకు ప్రత్యేక కృషి : డాక్టర్ రాధిక

**మదనపల్లెక్రైమ్, జనవరి 2 ప్రభాతవార్త.**

జిల్లాలో టీబీ నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా అడిషనల్ డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాధిక పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని టీబీ యూనిట్, ఏఆర్టీ, ఐసిటిసి సెంటర్లను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 1400 మంది టిబి వ్యాధిగ్రస్తులకు మందుల ద్వారా ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 65 మంది టీబీ, హెచ్ఐవి పేషెంట్లు ఉన్నారని, 35 మంది మొండి టీబీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా టీబీ యూనిట్ సిబ్బంది, ఏఆర్టీ సి సిబ్బందితో సమన్వయం చేసుకొని టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. వీరికి గల్ల పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ప్రభుత్వ మందులు అందజేస్తూ టీబి నియంత్రణకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుంచి పౌష్టికాహారం కోసం రూ. 6వేలు నగదు అందజేస్తున్నామన్నారు. ఇంకా నిక్షయమిత్ర లను ఎంపిక చేసి టీబీ రోగులను దత్తత తీసుకొని వారికి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 130 మంది నిశ్చయమిత్రులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆర్ బి



ఎస్ కే, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ శివప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 14 ఏళ్ల లోపు చిన్నారులకు స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామన్నారు. ఇందులో పిల్లలకు బర్త్ డిఫెక్ట్స్, వినికిడి లోపం, చూపు మందగించడం, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని గుర్తించడం, శరీర లోపాలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని డైస్ సెంటర్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి

**నందలూరు, జనవరి 2 ప్రభాతవార్త :**



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నందలూరు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కడప రోడ్డులోని శ్రీ సౌమ్యనాథ ఫీలింగ్ స్టేషన్ నందు పోలీసులు వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. అధిక లోడుతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని చెప్పారు. మైనర్లు వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించిన ఎస్ఐ, తనిఖీల్లో పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేయండి

### అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆకే పార్టీ అమర్నాథ్ రెడ్డి

**పీలేరు జనవరి 2, ప్రభాతవార్త :**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన గ్రామ మండల స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని ఆదేశించడంతో శుక్రవారం పీలేరు విఎస్ఆర్ కళ్యాణ వేదికలో నియోజకవర్గ వైసిపి కార్యకర్తల సమావేశం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీతో పొత్తు లేకుండా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కనివిని ఎరుగని అత్యంత మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రంలో అనేక రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఉద్ఘాటించారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందించే పథకాలు, సదుపాయాలు గ్రామ స్థాయిలో అందరికీ అందాలని రాష్ట్రవ్యాప్తంగా మా అధినేత జగన్మోహన్ రెడ్డి నాడు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని దాన్ని నేడు చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అందుకే గ్రామస్థాయి నుండి గ్రామ కమిటీలను బలోపేతం చేసుకుని వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తలు ద్వారానే పరిపాలన సాగించే విధంగా మన అధినేత ఆదేశించారని రాబోయే రోజులు మనవేనని ప్రతి ఒక్క నాయకుడు అంకితభావంతో అందరిని కలుపుకొని నిర్మాణాన్ని బలోపేతం చేపడుద్దామని తెలిపారు ప్రతి ఒక్క నాయకునికి గుర్తింపు కార్డు అందే విధంగా మన అధినేత జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

## రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వం



రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న మారెడ్డి లతారెడ్డి

**పులివెందుల, జనవరి 2 ప్రభాతవార్త :**

రైతులకు రాజముద్ర కలిగిన భూమి పాస్ పుస్తకాలను అందించి రైతుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది అని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండల రెవెన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, పులివెందుల మండల వైస్ ఎంపిపిఆర్. తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి పాల్గొని, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల భూములకు భద్రత కల్పించేలా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎటువంటి రాజకీయ ప్రచారాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని, ఇది నిజమైన రైతు రాజ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ గజేంద్రనాథ్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


# యల్లమ్మ ఆలయ భూమి ఆక్రమణల నుండి కాపాడండి

**మైదుకూరు, జనవరి 02, ప్రభాతవార్త:**

మండలం గంజికుంట పంచాయతి గ్రామ పొలం సర్వే నెంబర్ 802 లో ఉన్న యల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన బిజెపి నాయకుడు మాచనూరు సుబ్బరాయుడు అనంతరం మాట్లాడుతూ యల్లమ్మ తల్లి భక్తులు అనేక చోట్ల నుండి ఆలయానికి రావడం సంతోషమన్నారు. అంతేకాకుండా అమ్మవారి దేవస్థానం కోసం భక్తులు రావడం పూజలు నిర్వహించి అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో మంచి పనులు చేస్తున్నారని కాని ఆలయ భూమి అనుభవిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా అధికారులకు తెలిపారు. పూర్వకాలం నుండి అమ్మవారి ఆలయం ఉన్న తరువాత ఆలయానికి దారి ఉండదా అని ప్రశ్నించారు. మన సనాతన ధర్మంలో హిందువులే స్థలాలను కబ్జా చేయడం మంచిది కాదని అందరూ ఆలోచించాలని ఇక్కడ యల్లమ్మ గుడికి శుక్రవారం,







శనివారం ఎంతోమంది భక్తులు వస్తున్నారని ఇలాంటి సమయంలో ఆలయ అభివృద్ధి చేయాలనుకున్న వారికి ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకొని ఆలయానికి అధికారులు భద్రత కల్పించి ఆలయ భూమిని అమ్మవారి దేవాలయం పేరున ప్రకటించాలని లేనిపక్షంలో భక్తులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు రైతు నాయకుడు ఏవి రమణ కూడా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్, యల్లయ్య, రైతు నాయకులు రామ్మోహన్, యల్లమ్మ తల్లి ఆలయ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యల్లమ్మ తల్లి దేవస్థానం ఆవరణంలో మూడు తలల పాము తిరుగుతున్నట్లు ఈ మధ్యకాలంలో కుసం వదిలి వెళ్ళిన దృశ్యాన్ని మనం చూడవచ్చు ఈ విషయాన్ని భక్తులు తెలియజేశారు.

## ఇరుముడితో శబరిమలకు భక్తులు



**బద్వేల్ అర్బన్ జనవరి 02 ప్రభాతవార్త :**



తెలుగు గంగ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ఆలయ ప్రధాన అర్చకులు దత్త ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాల ధారణ చేసిన 25 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు, పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయ పూజారి వీరేశచార్యులకు ఆలయ నిర్వాహకులు వ్నల్లకొండు వెంకటరమణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజా, ఆలయ మేనేజర్ మాడపూర్ రమణ, ముచ్చర్ల ప్రవీణ్, సర్వేయర్ పెంచలయ్య, కుమారి, సురేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, వీరేశచార్యులు కుటుంబ సభ్యులు తో పాటు పలువురు అయ్యప్ప మాలధారణ ధరించిన వీరేశాచార్యులు కు పూలమాలవేసి, పండ్లు అందజేసి స్వామి వారి ఆశీర్వాదం పొందారు, గురువారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల ధారణ చేసిన దత్త, హరి, వీరేశచార్యులు, విష్ణు, రాఘవ, సోమశేఖర్, మోహన్ విష్ణు తో పాటు పలువురు అయ్యప్ప మాలధారణ చేసిన పలువురు అయ్యప్ప స్వామి భక్తులకు పలువురు వారి బంధుమిత్రులు భక్తులు పూలమాలవేసి స్వామివారికి ఫ్రూట్స్ అందజేసి అయ్యప్ప స్వాములు ఆశీర్వాదం పొందారు, శబరిమల లో వెలిసిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పలువురు కోరారు, శబరిమల ప్రయాణం సుఖవంతం కావాలని పలువురు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలి



**బద్వేలు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త**

తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలని,ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, గర్భవతి నుండి డెలివరీ వరకు వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలను తీసుకుంటుందన్నారు. వైద్య అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుని సలహా లేనిదే సొంత వైద్యం ప్రమాదకరం అన్నారు. వాతావరణంలో మార్పులు రావటం ,చలి ఎక్కువగా కావడంతో జలుబులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కాచి వడకట్టిన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్ ,వినయ్ కుమార్ లకు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సిహెచ్ఓ చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆశాలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**చాపాడు, జనవరి 2, ప్రభాతవార్త :**

మండలంలోని అన్నవరం సచివాలయ పరిధివెంగన్నగారిపల్లె గ్రామము నందు గురువారం జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు చేతుల మీదుగా 146 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసినట్లు తహసీల్దార్ రమాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టా దారు పాసు పుస్తకముల యందు ఖాతా నెంబరు,సర్వే నెంబరు, విస్తీర్ణంతోపాటు, సదరు భూమి విస్తీర్ణానికి చెందిన కొలతలతో పాటు కొలతలతో కూడిన మ్యాప్ ముద్రించడం వల్ల భవిష్యత్తులో రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగనవసరం లేదని అత్యంత భద్రతతో క్యూ ఆర్ కోడ్ కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండల టిడిపి అధ్యక్షులు, ఏపీ ఎస్పి డిసి డైరెక్టర్, అన్నవరం సుధాకర్ రెడ్డి, నంద్యాల లోకేశ్వర్ రెడ్డి, రీ సర్వే డిటి, నారాయణస్వామి, ఆర్,ఐ,శివశంకర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం తనిఖీ



**పీలేరు జనవరి 2 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మదనపల్లెలో జిల్లా కేంద్రంగా పీలేరును రెవెన్యూ డివిజనల్ కేంద్రంగా మంజూరు చేసి ప్రారంభించిన సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది పని కార్యక్రమాలను కార్యాలయం ఆవరణంలో జరిగే పనులను సిబ్బంది పనితీరును పరిశీలించడానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శుక్రవారం పీలేరులో తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పనులపై స్థానిక తహసిల్దారును శివకుమార్ తో మాట్లాడి విషయాలపై అవగాహన కల్పించారు. శాఖలకు కేటాయించిన గదులపై సూచన సలహాలు చేశారు. అలాగే కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నట్లు తహసిల్దారు తెలిపారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**బద్వేల్ అర్బన్ జనవరి 02 ప్రభాతవార్త :**



రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా వాహనాల రద్దీ కూడా పెరిగిందని ట్రాఫిక్ అంతరయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ లింగప్ప తెలిపారు, ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు పోలీస్ నిబంధనలు పాటిస్తూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ అడ్డంగా ఆటోలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు, శుక్రవారం సాయంత్రం నాలుగు రోడ్ల కూడలిలో పలువురు ఆటో డ్రైవర్లకు సిఐ లింగప్ప పోలీస్ నిబంధనల పట్ల అవగాహన కార్యక్రమాన్ని పలువురుతో కలిసి నిర్వహించారు, అనంతరం సిఐ లింగప్ప మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటోలు నడపాలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని పలువురు వాహనదారులకు సూచించారు, డ్రైవింగ్ లైసెన్స్ వెహికల్ ఆర్ సి, పొలీషన్ లాంటి రికార్డును వాహనాల వెంట వాహనదారులు ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లక్ష్మి నరసయ్య, లక్ష్మీనారాయణ, రామయ్య, సభాపతి హోంగార్డు గురవయ్య, ప్రకాష్, డ్రైవర్ సుధాకర్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్లొమా సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

**పీలేరు జనవరి 2 ప్రభాతవార్త:**



పీలేరు ఎంజెఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డిప్లొమా చేస్తున్న విద్యార్థులు సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో తమ సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో మూడవ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిప్లొమా చేస్తున్న సి. భావన అనే విద్యార్థిని 1000 /997 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభ కనబరిచిందన్నారు. అదేవిధంగా డిప్లొమా కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కె. మానస 900/874 మార్కులు సాధించిందన్నారు. అలాగే రెండవ సంవత్సరం డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వై. చరణ్ కుమార్ 1000/981 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారని చెప్పారు. అంతేకాకుండా పలువురు విద్యార్థులు 95 శాతం పై చిలుకు మార్కులు సాధించి ఉత్తీర్ణులైనట్లు తెలియజేశారు. అనంతరం పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులను ఈ సందర్భంగా చైర్మన్ ఎం.పి. అవినాష్ కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎన్.వి. నరసింహారావు, డిప్లొమా ఇంచార్జ్ కె. నరేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం అభినందించారు.

## భూమాయపల్లిలో భూ రీసర్వే ప్రారంభం

**ఖాజీపేట, జనవరి 02, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని భూమాయపల్లి రెవిన్యూ గ్రామంలో భూ రీ సర్వేను శుక్రవారం మండల తాహసిల్దార్ రమణమ్మ పూజాధికాలు నిర్వహించి ప్రారంభించారు. భూమాయపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో సర్వే నంబర్ 300 నుండి రీ సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రమణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాహసిల్దార్ ఓబయ్య మరియు మండల సర్వే శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ సర్వేయర్లు శివారెడ్డి, ఇస్మాయిల్, పవన్ కుమార్ రెడ్డి, సుబ్బరాయుడు మరియు వీఆర్వోలు మాధవి, సులోచనమ్మతో పాటు వీఆర్ఏలు శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రైతు విభాగం మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు జి.నాగిరెడ్డి మరియు టిడిపికి చెందిన గ్రామ పంచాయతీ నాయకులు ఎంజె సుబ్బారెడ్డి మరియు చిట్టిబోయిన కృష్ణ యాదవ్, టి.వై సుదర్శన్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సురేష్ కుమార్ మృతి

**బద్వేల్ అర్బన్ జనవరి 02 ప్రభాతవార్త :**



యల్లవపల్లె గ్రామానికి చెందిన వంక రాజు సుధాకర్ కుమారుడు సురేష్‌కుమార్ (21) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, వివరాల్లోకి వెళితే సురేష్ కుమార్ చిత్తూరు జిల్లా ఎస్విసిటీ ఇంజనీరింగ్ కళాశాలలో లాస్ట్ ఇయర్ చదువుతున్నాడు, గురువారం బైకుపై వెళుతూ చిత్తూరు అరకొండ రహదారిలో వినాయక స్కూల్ సమీపంలో అదుపుతప్పి పక్కనే ఉన్న దుకాణాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు, విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సురేష్ కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు, వంక రాజు సురేష్ కుమార్ చిన్న వయసులోనే మృతి చెందడం పట్ల ఎల్లవపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలిసి మెలిసి ఉంటూ మంచితనానికి మారుపేరుగా ఉంటూ అందరిలో చెరగని ముద్ర వేసుకున్న వంకరాజు సురేష్ కుమార్ మృతి పలువురిని కలవరపాటుకి గురి చేసింది, విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారి పవిత్ర ఆత్మ శాంతి కలగాలని పలు ఆకాంక్షించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కురబలకోట జనవరి 2 ప్రభాతవార్త**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కురబలకోట తహసిల్దార్ ధనుంజయులు అన్నారు. శుక్రవారం కురబలకోట మండలం అంగళ్లు గ్రామం బ్రాహ్మణవడ్డీపల్లెలో జరిగిన గ్రామసభలో రైతులకు పట్టాదారు వాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతరం తప్పు లు లేకుండా రైతులకు భూరక్ష పట్టాదార్ పాస్ పుస్తకాలను రీ సర్వే చేసిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రెవెన్యూ అధికారులు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో తాసిల్దార్ ధనుంజయులు మాట్లాడుతూ తప్పు ఏవైనా ఉంటే రైతులు నుంచి అర్జీలు స్వీకరించి సరిదిద్దుతామని తెలిపారు. గ్రామసభలో రైతులకు అంగళ్ళసర్పంచ్ పో రెడ్డి విశ్వనాథ్ రెడ్డి చేతుల మీదుగా పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. ముతకన వారి పల్లి గ్రామ రైతులకు నంది రెడ్డి గారి పల్లి సచివాలయం వద్ద పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శేషాద్రి రావు, మండల సర్వేయర్ భువనేశ్వరి, గ్రామ విఆర్వో ఖాదర్ బాషా సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవలో రెవెన్యూ

**దువ్వూరు, జనవరి 02, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన గుడిపాడు గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభను సచివాలయంలో నిర్వహించగా తాసిల్దార్ సంజీవరెడ్డి పట్టా దారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో కొత్తగా పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు మండలంలోని 9 గ్రామాల్లో వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పట్టా దారు పాస్ పుస్తకాల్లో రైతులకు సంబంధించిన భూములు ఎటువంటి తప్పులు లేకుండా చేశామని ఇంకా ఏమైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని సరి చేస్తాం అన్నారు. రెండు రోజుల పాటు గుడిపాడులో జరిగే ఈ కార్యక్రమంలో రైతులకు 1076 పాస్ పుస్తకాలు అందజేయవలసి ఉందని ప్రతి ఒక్కరూ వేలిముద్రలు వేసే తమ పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, డిప్యూటీ తాసిల్దార్ కరీముల్లా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమలో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టాలి

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి

కరువుకు నిలయంగా ఉంటున్న రాయలసీమలో మైక్రోసాఫ్ట్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ అధ్యక్షతన కేంద్రమాజీ మంత్రి విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి చెందిన ఏడుగురు ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించినా రాయలసీమ అభివృద్ధికి వారు చేసింది శూన్యమన్నారు. ఆర్థికంగా వారు ఎదిగారేతప్పా ప్రజల అభివృద్ధిని గురించి పూర్తిగా విస్మరించాలరన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా రాయలసీమ అభివృద్ధిపై పట్టించుకోకపోవడం బాదాకరన్నారు. రాయలసీమలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతూ ప్రజలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైక్రోసాఫ్ట్ సత్యనాదేళ్ళ ద్వారా రాయలసీమలో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేస్తే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ అధినేతతో మాట్లాడి రాయలసీమ పరిశ్రమ వచ్చేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం కూడా కేంద్ర ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఉపాదిహామీలో మహాత్మగాంధీపేరును తొలగించి దేశద్రోహం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్, డాక్టర్ ఎస్‌కె.బాషా, మీనాకుమారి, ముభాకర్, మహబూబ్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోంచేసిన రాజంపేట సబ్ కలెక్టర్

**సుండుపల్లె,జనవరి 02,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రాయవరం పంచాయతీలోని ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం సబ్ కలెక్టర్ సిహెచ్ భావన తనిఖీ చేశారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మను అస్వస్థతకు గురైన విద్యార్థుల యొగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ చాక్లెట్లను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, మండల తహసిల్దార్ మహబూబ్ చాంద్,మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్, జనసేన వీర మహిళ రెడ్డిరాణి, శ్రీనివాసులు,గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీవన ప్రమాణ పత్రాల అప్లోడింగ్తో

## పెన్షనర్లతో కళకళలాడిన ట్రెజరీ కార్యాలయం

**రాజంపేట, జనవరి 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు నిర్ణయించిన జీవన ప్రమాణ పత్రాల సమర్పణ గడువు జనవరి ఒకటవ తేదీ ప్రారంభం కావడంతో శుక్రవారం పెన్షనర్లతో ట్రెజరీ కార్యాలయం కలకల్లాడిపి. ఫిబ్రవరి 28వ తేదీ వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఇంతలోపు విశ్రాంత ఉద్యోగులు తమ జీవన పత్రాలు సమర్పించకపోతే వారికి తదుపరి నెలలో పెన్షన్లు పడవని ప్రభుత్వం జారీ చేసింది.ఈ విషయాన్ని రాజంపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో పెన్షనర్లలో ఇటీవల విస్తృత ప్రచారం అవగాహన కల్పించడం జరిగింది. దీంతో జనవరి రెండవ తేదీనే పెన్షనర్లు భారీ సంఖ్యలో తమ జీవన ప్రమాణ పత్రాలు సమర్పించడానికి సబ్ ట్రెజరీ రాజంపేట కార్యాలయానికి క్యూ కట్టారు. ఈ విషయమై సబ్ ట్రెజరీ అధికారులు సహకరించాలని విశ్రాంత ఉద్యోగుల రాజంపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య ఇటీవలనే అసిస్టెంట్ ట్రెజరీ అధికారి రవిశంకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏ టి ఓ ఆదేశాలతో శుక్రవారం రాజంపేట సబ్ ట్రెజరీ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జీవన పత్రాలు సమర్పించడానికి వచ్చిన పెన్షనర్లకు పూర్తిగా సహకరించారు. అధిక సంఖ్యలో వచ్చిన పెన్షనర్లకు అన్ని విధాల సహకరించి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సీనియర్ సిటిజెన్లు కూడా అయిన విశ్రాంత ఉద్యోగులను గౌరవిస్తూ ప్రమాణ పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోసబ్ ట్రెజరీ అధికారి లక్ష్మి నారాయణ, ఏటీవో రవి శేఖర్, అరిగేల మణి కంఠ, శశికళ, షేక్ సాదక్ భాష, సిహెచ్ జయకర్, పి రాజగోపాల్ రెడ్డి ,మోడీ మహేష్,జి సుజాత, జి.హరి,డి.ఎస్. సుమలత సేవలు అందించారు.



జీవన ప్రమాణ పత్రాలను అప్లోడ్ చేస్తున్న ట్రెజరీ సిబ్బంది